

అభ్యుదయ తెలుగు

కవితా పితామహుడు 'గురజాడ' : జెవివి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

అభ్యుదయ తెలుగు కవితా పితామహుడు గురజాడ అప్పారావు వర్ధంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని చింతపర్తి జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెవివి అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ అంటరాని తనం, కన్యాశుల్కం, బాల్య వివాహం, మూఢనమ్మకాలు వంటి దురాచారాలపై తన రచనల ద్వారా పోరాటం చేసిన సాహితీకారుడు గురజాడ అన్నారు. 19వ శాతాబ్ధంలోను, 20వ శాతాబ్దంలో ఆయన చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలు పొందుతున్నాయన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రెడ్డెప్ప రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్ బాబు, యుగంధర్, దామోదరం, సువర్ణాదేవి, సరిత, రమాదేవి, మునిరాజ, సుబ్బారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను తొలగించాలి

రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణంలోని అక్రమ కట్టడాలను తొలగిస్తామని రవాణా, యువజన క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో అక్రమ కట్టడాలు ఎక్కువగా ఉన్నాయని, ఇవన్నీ వెంటనే తొలగించాలని తెలిపారు. ఇకనుంచి పట్టణంలో అక్రమ కట్టడాలు నిర్మిస్తే సహించేది లేదన్నారు. పట్టణంలో చాలామంది రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నారని, వ్యాపారస్తులకు ఎట్టి పరిస్థితులలో అన్యాయం చేయమని చెప్పారు. పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సుందరంగా తీర్చి దిద్దేందుకు ఆక్షన్ ప్లాన్ తయారు చేస్తామని చెప్పారు. గతంలో భూ ఆక్రమణలు అధికంగా జరిగాయని, ముఖ్యంగా మదనపల్లె నియోజకవర్గంలో భూ ఆక్రమణలపై ప్రత్యేక చర్యలు తీసుకొని భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని రాబోయే రోజులలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తామని తెలిపారు. పులివెందులలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసి క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు..

త్వరలో అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఆవులవాండ్లపల్లె, కావలి వాండ్లపల్లెలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాయచోటి నియోజకవర్గంలో ఎంతోమంది అనర్హులకు పెన్షన్లు మంజూరు చేశారని చెప్పారు. నేడు కూటమి ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించి, త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు..

రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఎపి ఎస్‌పి డిసిఎల్ సిఎండి సంతోష్‌రావుకు సూచించారు. పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో సిఎండి సంతోష్‌రావు తమ కుమారుని వివాహానికి హాజరు కావాలని మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి విశేష కృషి చేస్తో ఒదని రాయ చోటి నియోజకవర్గంలో రైతులకు, గృహ అవసరాలకు సంబంధించి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎఇ, డిఇలకు సూచించారు.

నూతన ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి..

పిఎంఎవై 2.0 పథకం ద్వారా కొత్త ఇల్లు మంజూరు కోసం వెంటనే దరఖాస్తులు సమర్పించాలని మంత్రి పేర్కొన్నారు. పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పిఎంఎవై 2.0 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం ద్వారా కొత్తగా ఇల్లు మంజూరు కోసం లబ్ధిదారులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, బ్యాంకు పుస్తకం, రేషన్ కార్డు, కుల, ఆదాయ సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీలను సంబంధిత హౌసింగ్ కార్యాలయాలలో సమర్పించాలన్నారు.

సచివాలయ ఉద్యోగికి అస్వస్థత

శనివారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఆవుల వాండ్లపల్లెలో పెన్షన్లు పంపిణీ చేస్తూ సొమ్మసిల్లి పడిపోయిన సచివాలయ ఉద్యోగినికి మంత్రి వాటర్ బాటిల్ ఇచ్చి రెస్ట్ తీసుకోవాలని ఆమెను ఓదార్చారు. దీంతో ఉద్యోగులపై మంత్రి చూపుతున్న అభిమానం, మమకారంపై పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



సచివాలయ ఉద్యోగికి నీటిని అందిస్తున్న మంత్రి

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు

ప్రజాశక్తి - సంబేపల్లి (రాయచోటి)

యువ ఉత్సవ్-2024 లో భాగంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న ప్రాజెక్టుల ప్రదర్శనకు సంబేపల్లి హైస్కూల్ విద్యార్థుల 'ఎకో సేఫ్ విత్ ఆక్వా సేఫ్' ప్రాజెక్టు ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రాయచోటిలోని భాస్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో నిర్వహించిన యువ ఉత్సవ్-2024 సైన్స్ ఎగ్జిబిషన్‌లో తమ పాఠశాలకు చెందిన తరుణ్ కుమార్ గౌడ్, నాగచైతన్య రెడ్డి పాల్గొన్నారన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించడానికి 'ఎకో సేఫ్ విత్ ఆక్వా సేఫ్' అను ప్రాజెక్టును ఈ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారన్నారు. ఈ ప్రాజెక్టుల ప్రదర్శనలో ప్రతిభ కనబరిచి మూడవ స్థానం సాధించి రూ. 3000 నగదును కైవసం చేసుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. జిల్లాస్థాయి ప్రాజెక్టుల ప్రదర్శనలో పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను, గైడ్ టీచర్ మార్ల ఓబుల్‌రెడ్డిని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం, ఉప విద్యాశాఖాధికారి శివప్రకాశ్ రెడ్డి శనివారం ఉదయం ప్రత్యేకంగా అభినందించారన్నారు. కార్యక్రమంలో చప్పిడి పద్మజ , విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న డిఇఒ

నిరర్థక వివాదం

ప్రజా'దృష్టి'

రాయలసీమ థర్మల్ పవర్‌ప్లాంట్ ఫ్లైయాష్ తరలింపు వ్యవహారం నిరర్థక వివాదంగా మారింది. జిల్లాలోని జమ్మలమడుగు నియో జకవర్గం ఎర్రగుంట్ల మండల పరిధిలోని కల్లమల గ్రామ సమీపంలో నిర్మితమైన ఆర్‌టిపిపి ప్లాంట్ బూడిద తరలింపుపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి కుటుంబీకుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. బూడిద తరలింపు వ్యవహారంతో సామాన్యులకు ఎటువంటి సంబంధం లేదు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంతటి స్థాయిలో ఘర్షణ పడితే ప్రజా సమస్యలు ఎప్పుడో చిటికెలో పరిష్కారమయ్యేవి. ఇద్దరు నాయకులు ఇటువంటి ప్రయత్నం చేయడం లేదు. కేవలం తమ స్వార్థప్రయోజనాల కోసమే కూటమికి చెందిన ఇద్దరు నాయకులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యవహరించడం సిగ్గు చేటు. సమస్య ఏదైనా ఉంటే ఇద్దరూ కూర్చుకుని పట్టు విడుపులుగా వ్యవహరిస్తే సమస్య సమసిపోయేది. మొండిగా వ్యవహరిస్తే తెగేదాకా లాగడమే అవుతుందనే సంగతిని గ్రహించాలి. ఎవరికి ఉపయోగం ఉండకపోగా అనర్థమే అవుతుందనే సంగతిని ప్రజాప్రతినిధులుగా వ్యవహరిస్తున్న నాయకులకు తెలియదను కోలేం. చివరికి సంబంధిత రాష్ట్ర ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ దగ్గర నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరికి వెళ్లడం ఉత్కంఠను కలిగిస్తోంది. ఇటువంటి ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో సిఎంఒ నుంచి ముగ్గురు నాయకులకు పిలుపురావడం, దీనికి జెసి ప్రభాకర్‌రెడ్డి వెళ్లబోనని లీకులివ్వడం ఉత్కంఠను కలిగిస్తోంది. ట్రాన్స్ ఫోర్టు బకాయి చెల్లింపుల దశలోనే సమస్యను పరిష్కరించుకోవాల్సిన నాయకులు, కంపెనీల తరుపున నిలబడి పోటాపోటీగా రాజకీయం చేయడం ఏమిటో తెలియడం లేదు. ప్రజల ఓట్లను గెలిచిన ప్రజా ప్రతినిధులు ఎవరి ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారో గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మొన్న జమ్మలమడుగు నియోజక వర్గ కేంద్రంగానే ఆదానీ పంప్డ్ స్టోరేజీ విద్యుత్ ఉత్పాదన ప్లాంట్‌పై దాడి, నేడు సిమెంటు కంపెనీల మాటున కూటమి నాయకులు నిలబడి స్వార్థప్రయోజనాల కోసం పోరాటడం విస్మయాన్ని కలిగిస్తోంది. 2014 నుంచి 2024 వరకు జమ్మలమడుగు కేంద్రంగా కూటమి నాయకత్వం అరాచక పాలన సాగిస్తోంది. ఫలితంగా జిల్లా పారిశ్రామికాభివృద్ధిపై పెనుప్రభావం చూపుతోంది. ఫలితంగా పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావడానికి జంకుతున్న పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా నిరుద్యోగం తాండవం చేస్తోంది. నిరుద్యోగులు దేశాలు పట్టిపోతున్న ఘటనలు కొల్లలు. సహజంగానే కూటమి హయాంలో జిల్లాకు కొత్త పరిశ్రమలు రావు, రానివ్వరు, ఒకవేళ వచ్చినా రాజకీయ పరిపక్వత లోపం వెరసి, వైఎస్ కుటుంబ బూచిని చూపుతూ పాలకులు ఇతర ప్రాంతాలకు కంపెనీలను తరలించిన అనుభవాలు ఉన్నాయి. జిల్లాకు చెందిన కూటమి నాయకత్వం స్వార్థప్రయోజనాల కోసం పారిశ్రామికాభివృద్ధిని అడ్డుకోవడం తగదనే సంగతి గ్రహించాలి. లేనిపక్షంలో భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసిన నాయకులుగా మిగిలిపోతారనడంలో సందేహం లేదు. ఇప్పటికైనా జిల్లా నాయకత్వం కారణంగా కొప్పర్తి ఎంఎస్‌ఎంఇ, అదానీ పంప్డ్ స్టోరేజీ ప్లాంట్, తాజాగా బూడిద వ్యవహారం కారణంగా జిల్లా పారిశ్రామికానికి వాటిల్లిన నష్టం ఇక చాలు, ఇంతటితో రాజకీయ క్రీడలు ఆపితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందనే సంగతిని గ్రహించాలి.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి



రమణయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

బాధితులకు అండగా ఉంటాం :'నల్లారి'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

బాధితులకు ఏ కష్టమొచ్చినా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గండబోయనపల్లి పంచాయతీలో వివిధ ప్రమాదాల్లో గాయ పడిన బాధితులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడిన యర్థావాండ్లపల్లికి చెందిన టిడిపి నాయకులు రమణయ్య ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎగువ, దిగువ మేకలవారిపల్లిలో పర్యటించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి సభ్యత్వ నమోదు చేసుకోవడం ద్వారా బాధితులకు వచ్చే ప్రమాద భీమా అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కంభం నిరంజన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్ర నాటక కర్త 'ధర్మవరం'

ప్రజాశక్తి - కడప అర్బన్

రాయలసీమ తొలి తెలుగు స్వతంత్ర నాటక కర్తగా ధర్మవరం రామకృష్ణమాచార్యులు తెలుగు నాటక రంగ చరిత్రలో అద్వితీయమైన స్థానాన్ని సంపాదించి 'ఆంధ్ర నాటక పితామహులు'గా కీర్తింపబడ్డారని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం స్థానిక రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో జిల్లా రచయితల సంఘం వారు ధర్మవరం వారి 112 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ నాటక రచనలో ధర్మవరం వారు చేసిన ప్రయోగాలు అన్నీ, ఇన్నీ కాదని పేర్కొన్నారు. నాటకాల్లో నటుల్ని దృష్టిలో పెట్టుకుని పాత్రని రూపొందించే సంప్రదాయానికి తెరతీసింది, నాటకాల్లో పద్యాలకు,పాటలకు స్థానం కల్పించింది కూడా ఆయనేనని అన్నారు. ఈ సందర్భంగా రంగస్థల కళాకారులు కల్లూరు బాల ఎల్లారెడ్డి, డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్రెడ్డి,అంకిరెడ్డి నారాయణరెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు,సి చెన్నారెడ్డి, చంద్రకాంత్ శివయ్య, నటకళాతపస్వి ఏవీఎస్ రాజు, సురతాని నాగన్న, బద్వేల్ కిరణ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, డాక్టర్ పాలెం వేణుగోపాల్, జీవకళ సత్యనారాయణ, కళాకారులు మందల మురళి,ప్రకాశం, దాసరి సుధాకర్, బ్యాంకు గంగయ్య, తపలిస్టు గంగయ్య, బాల ఓబయ్య పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధే పిటిఎం లక్ష్యం : డిఇఒ



ఎంఇఒ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న డిఇఒ

ప్రజాశక్తి-పీలేరు

విద్య, పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్ మీట్ విజయవంతంగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె. సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి పీలేరు పట్టణం, కోటపల్లి జడ్‌పిబాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, సిబ్బందితో సమావేశమై, డిసెంబర్ 7న జరగనున్న మెగా పేరెంట్ టీచర్ మీట్‌పై కీలక సూచనలు చేశారు. విద్యా ప్రాధాన్యతను గుర్తించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య మరింత సాన్నిహిత్యాన్ని ఏర్పరచాలన్నది ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. విద్యాభివృద్ధి, పాఠశాలల ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ సమావేశం విద్యార్థుల భవిష్యత్తుకు కీలకంగా ఉండాలని, తల్లిదండ్రుల భాగస్వా మ్యంతో పాఠశాల అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మలుపు కావాలన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు అందించి, వారిని తప్పక హాజరు పరచాలని సూచించారు. ఆ రోజున విద్యార్థులందరికీ హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేయాలని కూడా ఆదేశించారు. సమావేశంలో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు లేకుండా, పూర్తిగా విద్యా విషయాలపై చర్చించాలని చెప్పారు. ఉన్నత స్థాయిల్లో ఉన్న ఆ పాఠశాల పూర్వ విద్యార్థుల విజయ గాధలను వివరిస్తూ విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. సమావేశాల్లో తల్లిదండ్రుల అభిప్రాయాలతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని, విద్యారంగంలో ప్రోత్సాహం కలిగించేలా అతిథులు విద్యార్థులతో మాట్లాడేలా చూడాలని చెప్పారు. పండుగ వాతావరణంలో జరిగే ఈ సమావేశాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని పేర్కొన్నారు. ఎఇఒలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అందరూ కలిసి హాజరుకావాలన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసేందుకు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని ఆదేశించారు. అనంతరం డిఇఒ స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. సమావేశం విజయవంతం అయ్యేందుకు ఎంఇఒలు, సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో కోటపల్లి జడ్‌పిఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివశంకరయ్య, పాఠశాల సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారులు వై. లోకేశ్వర్ రెడ్డి, బి. పద్మావతమ్మ, సిఆర్‌పిలు, జలకనూరి మురళీధర్ రాజు, మాధవి, అశోక్, నాగరాజు, డీఈఓ క్యాంప్ క్లర్క్ హబీబ్‌బాషా పాల్గొన్నారు.

టిడిపి ఐక్యతను దెబ్బతీసేందుకు కుట్రలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నియోజకవర్గంలో టిడిపి ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆరోపించారు. శనివారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు బాధ్యతా యుతంగా పనిచేసినప్పుడే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎక్కడా అవినీతికి తావు లేకుండా ప్రజలకు సేవలు అందించాలని అధికారులను కోరామన్నారు. అవినీతికి అలవాటు పడిన కొంతమంది అధికారులకు ఇది నచ్చడం లేదన్నారు. ఈ కోవలోనే మదనపల్లి తహసిల్దార్ ఖాజాబీ అవినీతి చరిత్ర ఎంతో ఉందని, గతంలో గుర్రంకొండలో పనిచేసినప్పుడు ఆమెపై అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. కొందరు నాయకులు ఆమెను వెంట పెట్టుకొని సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దగ్గరకు వెళ్లి ఏదో చేయాలని చూస్తున్నారని వారికి పార్టీనే తగిన రీతిలో సమాధానం చెబుతుందన్నారు. టిడిపి క్రమశిక్షణ కలిగిన పార్టీ అని ఇష్టానుసారంగా వ్యవహరించడం ఇక్కడ కుదరదని స్పష్టం చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో అవినీతిని నిర్మూలించడానికి 7995699097 అనే టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామన్నారు. అధికారులు ఎవరైనా లంచం అడిగితే ప్రజలు ఈ నెంబరును సంప్రదించవ చ్చున్నారు. తాము స్పష్టమైన వైఖరితో ముందుకు వెళ్తున్నామని, ఇది పార్టీ నాయకులు ప్రజలు గమనించాలన్నారు. అనంతరం టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్, బాలుస్వామి మాట్లాడుతూ మదనపల్లి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే షాజహాన్ బాషా అహర్నిశలు శ్రమిస్తున్నారని, ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఇది జీర్ణించుకోలేని కొంతమంది వ్యక్తులు ఆయన ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రలు చేయడం తగదన్నారు. ఎవరెన్ని కుట్రలు రచించిన ఎమ్మెల్యే నిర్దిష్టమైన ప్రణాళికతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ, ప్రజలకు అండగా నిలుస్తూ కూటమి నాయకులు, కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇలాంటి విధానాలను మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఎస్.ఎ.మస్తాన్, నాగూర్ వలి, షంషీర్, నాదెళ్ల శివన్న, జెసిబి మధు, జెసిబి వేణు, బీదం గురునాథ్‌యాదవ్, బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకటరమణారెడ్డి, డాన్స్ రెడ్డెప్ప, రామిశెట్టి కృష్ణ, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, రెడ్డి రాయల్స్, రఘుపతి నాయుడు, సహదేవ నాయుడు, కంచర్ల మల్లికార్జున నాయుడు, జీవినాయుడు, టిఎన్‌టియుసి ఖాసీం, పులి మహాలక్ష్మి, రాధమ్మ, నాగమణి శ్యామలమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ఎన్‌ఒసి ఇవ్వడంలో తహశీల్దార్ నిర్లక్ష్యం తగదు



తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న 1వ వార్డు ప్రజలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆలయ నిర్మాణానికి ఎన్‌ఒసి ఇవ్వడం పట్ల తహశీల్దార్ ఖాజాబీ నిర్లక్ష్యం వహిస్తున్నారని నిరసిస్తూ శనివారం 1వ వార్డు ప్రజలు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని 1వ వార్డు అమ్మచెరువుమిట్ట వద్ద గడిచిన 20 ఏళ్లకి పైగా రాముల వారి ఆలయం ఉందన్నారు. ఈ చిన్న ఆలయాన్ని పునఃనిర్మాణం చేయడం కోసం గడిచిన కొన్నేళ్లుగా ప్రభుత్వాలకు, పాలకులకు నిధుల కోసం స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో ఆలయ నిర్మాణం కోసం దేవాదాయ శాఖ ద్వారా రూ.10 లక్షల స్కీంకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తుపై ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుకు అనుమతి లభించిందన్నారు.అయితే ఈ నిధులు మంజూరు కావడానికి స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు సిఫారసు లేఖతో పాటు మండల తహశీల్దార్ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అందజేయాలని అందులో ఉందన్నారు. ఈ విషయంపైన స్థానిక ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే షాజహాన్ బాషాను సంప్రదించగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ సిఫారసు లేఖను అందించారని అన్నారు. తహశీల్దార్ దృష్టికి ఈ విషయాన్ని ఎమ్మెల్యే తీసుకెళ్లారని అన్నారు. ఈ పరిస్థితుల్లో మండల సర్వేయర్ ఆలయ ప్రాంగణం వద్ద సర్వే నిర్వహించి స్కెచ్ అందజేశారన్నారు. విఆర్ఒ స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధుల నుంచి ప్రజల నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేయడంతో పాటు ఆర్ఐ రిపోర్టు ఇచ్చారన్నారు. గత రెండు నెలలుగా తాము తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగు తున్నా ఎన్‌ఒసి ఇవ్వకుండా తహశీల్దార్ పెండింగులో పెట్టడాన్ని ఆక్షేపించారు. ఎన్‌ఒసి మంజూరు చేయకపోవడంపై తహసిల్దార్ వైఖరిని తప్పు పట్టారు. ఈ సమస్యపై డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో స్థానికులు కోన భాస్కర్, ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లి కార్జున నాయుడు, డాన్స్ రెడ్డెన్న, యర్రబల్లి వెంకట రమణారెడ్డి, నాగార్జున, అశోక్, తమ్మిశెట్టి రామకృష్ణ, నాగరాజు, శివా నంద నాయక్, గాంధీ, వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

అన్నమాచార్య యూనివర్సిటీ పన్నులు చెల్లించరా?

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యాసంస్థలను అడ్డుపెట్టుకొని, ఆక్రమణలే కాకుండా పన్నులు కూడా ఎగవేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం తీరుపై టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు రూ.46 లక్షల పైచిలుకు పన్నులు ఉన్న చెల్లించకుండా ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నోటీసులకు సమాధానం చెప్పకుండా ప్రభుత్వ ఖజానాకే పంగనామాలు పెడుతున్న అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం టిఎన్ఎస్ఎఫ్ కార్యాలయంలో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ మండిపడ్డారు. యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ కోట్లల్లో విద్యా వ్యాపారం చేస్తూ ప్రభుత్వానికి రావాల్సిన లక్షలాది రూపాయలు చెల్లించకుండా ఎగనామం పెడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు దారుణమని, గత ప్రభుత్వం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల భారీగా పన్నులు బకాయిలు ఉన్నా ఎలా యూనివర్సిటీ హోదా ఇచ్చిందో అర్థం కావడంలేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దీని వెనుక ప్రభుత్వ ఆదాయానికి గండిపడినా అడ్డదారుల్లో విద్యా వ్యాపారం చేసే వారికి మాత్రం దోచిపెట్టె ధోరణి కనిపిస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి యూనివర్సిటీ నుంచి పెండింగ్ బకాయిలను రాబట్టాలని, లేనిచో యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇరువురు డిమాండ్ చేశారు.

ఎయిడ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం అవుదాం

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఎయిడ్స్ నిర్మూలనలో అందరం భాగస్వామ్యం అవుదామంటూ యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. డిసెంబరు 1న ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థుల చైతన్య ర్యాలీ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అనేది హ్యూమన్ ఇమ్యూనోడెఫిసియెన్సీ వైరస్ (హెచ్ఐవి) కారణంగా ఏర్పడుతుందన్నారు. ఈ వ్యాధి శరీరంలోని రోగనిరోధక శక్తిని తగ్గిస్తుందని, దీని వల్ల శరీరం ఇతర వ్యాధులకు గురవుతుందని తెలిపారు. రక్తమార్పిడి, కలుషిత సిరంజీల ద్వారా ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. రక్త పరీక్షల ద్వార ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ చేస్తారన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులు సమా జానికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఎన్. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ వ్యాధి పట్ల మనచుట్టూ ఉన్న సమా జాన్ని చైతన్యం చేయాలన్నారు. ఆచార్య కె.ఎస్.వి కృష్ణారావు డాక్టర్ టి.చంద్ర శేఖర్ మాట్లాడారు. ఎన్.ఎస్.ఎస్ 2,8,9 యూనిట్ల ప్రొగ్రాం ఆఫీసర్లు ఎస్.పి. వెంకట రమణ, డా.ఎస్.సుమిత్ర, డా.కె.శ్రీనివాస రావు ఎయిడ్స్ వ్యాధి నిర్మూల నలో భాగస్వామ్యం అవుదామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీ పరిపాలన భవనం నుంచి ప్రధాన ద్వారం మీదుగా అంతర్గత రహదారుల్లో కొనసాగింది.



ఆక్వా వాటర్ ప్లాంట్ సందర్శనలో విద్యార్థులు

వృత్తి నైపుణ్య కోర్సులపై అవగాహన

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులచే వృత్తి నైపుణ్య కోర్సులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఒకేషనల్ ఎడ్యుకేషనల్ లో భాగంగా బి.కొత్తకోట రాయల్ ఆక్వా వాటర్ ప్లాంట్ క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఐటిపిఇఎస్ మరియు ఎలక్ట్రానిక్ ద్వారా విద్యార్థులకు ఆన్‌లైన్ సేవలు అవగాహన సదస్సు ఉన్నత ఉద్యోగ ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయని తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా 9 తరగతి నుంచి 12వ తరగతి వరకు వృత్తి విద్య కోర్సులు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు సైతం అందజేయడం,అనంతరం వారికి వృత్తి విద్య కోర్సులపై అవగాహన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ఇన్‌ఛార్జి నరేందర్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఒకేషనల్ కోర్సు ఉపాధ్యాయులు సురేంద్ర, దేవేంద్ర, ఉపాధ్యాయులు సునీత, హనుమంత్ రెడ్డి, స్వామినాథన్, వ్యాయామ ఉపాధ్యాయుడు సుధీర్‌కుమార్, కేశవులు సిబ్బంది పాల్గొన్నారు.

శాశ్వత సభ్యత్వం తీసుకున్న 'పంతగాని'

ప్రజాశక్తి- రైల్వేకోడూరు



సిఎం చే సభ్యత్వం తీసుకుంటున్న పంతగాని

టిడిపి శాశ్వత సభ్యత్వాన్ని పంతగాని నరసింహంప్రసాద్ లక్ష రూపాయలు చెల్లించి ముఖ్య మంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు చేతుల మీదుగా సభ్యత్వాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పంతగాని మాట్లాడుతూ టిడిపిలో చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభు త్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ టిడిపి అభివృద్ధికి తాను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

త్రోబాల్ జాతీయ స్థాయికి ఎంపికైన ఎన్‌కెఆర్ పేట విద్యార్థి

ప్రజాశక్తి-రామపురం

జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు నీలకంఠరావుపేట జడ్‌పి హైస్కూల్(తెలుగు) విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల పీడీ నరేంద్రకుమార్ రెడ్డి తెలిపారు. చిత్తూరు జిల్లా పూతలపట్టులో రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో అండర్-14 బాలుర పోటీలో తమ పాఠశాల విద్యార్థి జి.నాగచైతన్య జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. జాతీయస్థాయికి పాఠశాల విద్యార్థి ఇది కావడం వల్ల ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థి జాతీ యస్థాయికి ఎంపిక కావడంలో కీలక భూమిక పోషించిన పీడీ నరేంద్ర కుమార్‌రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో పాటు పలువురు అభినందించారు.



జగదీశ్వర్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి

జగదీశ్వర్‌రెడ్డిని పరామర్శించిన 'ఆకేపాటి'

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి అనారోగ్యంతో ఉండడాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్,సౌమ్యనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి,గీతాల నరసింహారెడ్డి, గుండు మల్లికార్జునరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, మధుయాదవ్, మధు రాజు, గంగయ్య, నవాబ్, రమేష్‌రెడ్డి, ఆది పాల్గొన్నారు.



ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న టిడిపి నాయకులు

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి-ములకలచెరువు

ములకలచెరువు మండల సర్వసభ సమావేశం వాయిదా వేసినట్లు ఎంపిడిఒ హరినారాయణ తెలిపారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలపడంతో టిడిపి నాయకులు ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో అప్రజాస్వామికంగా ఇష్టానుసారం ప్రతిపక్ష, స్వతంత్ర పార్టీల అభ్యర్థుల నామినేషన్లు బలవంతంగా చించేసి దౌర్జన్యంతో వక్రమార్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అన్నారు. అటువంటి వారు ప్రజాప్రతినిగా పరిగణింపబడరని అందుకు చట్టసభల్లో వారు ప్రజా ప్రతినిధులుగా అనర్హులని అన్నారు. తన పదవులకు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో నిలిచి గెలిచి సభలకు రావాలని అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం ప్రజలకు అందించిన వారమవుతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పార్లమెంట్ కార్యదర్శి ఎర్రగుడి సురేష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కెవి.రమణ, మాజీ వైస్ ఎంపిపి నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసిలు రమణారెడ్డి, మస్తాన్, సిద్దయ్య, రామచంద్ర, చాన్‌బాషా, రవిచంద్ర, మాజీ ఎంపిపి సిగి నరసింహులు, రామాంజులు, సుబ్బి నాయుడు పాల్గొన్నారు.

చట్టాలపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-వీరబల్లి



మహిళా సదస్సులో మాట్లాడుతున్న ప్యానెల్ అడ్వకేట్ నాగేశ్వరరావు

మండలంలోని ఎంపిడిఒ సభ భవనంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో 'విధాన్ సే సమధాన్' పేరుతో మహిళలకు చట్టాలు, సంక్షేమ పథకాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్యానల్ అడ్వకేట్ మంద నాగేశ్వరరావు, అడ్వకేట్ వెంకటర మణమూర్తి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానం, హైకోర్టు, జిల్లా కోర్టుల ఆదేశాల మేరకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు నేటి సమాజంలో చట్టాలు తెలుసుకొని మంచిగా మెలగాలని, గృహ హింస చట్టం, మనో వృత్తి వరకట్నం, సంక్షేమ పథకాలు తదితర చట్టాలు, అంశాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకించి గృహహింస, వరకట్న వేధింపులు మహిళల అపహరణ, అక్రమ రవాణా, యాసిడ్ దాడులు, మానభంగాలు గురించి సదస్సులలో చర్చించారు. మహిళలు మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే న్యాయ విజ్ఞాన సదస్సుల ఆవశ్యకత అన్నారు. ప్రధానంగా మహిళల చట్టా లను వివరించి మేల్కొల్పడం ఇందులో భాగమే నన్నారు. మహిళలు చైతన్యవంతురాలు అయినప్పుడే కుటుంబం, సమాజం సౌభాగ్యవంతంగా ఉంటుందన్నారు. ప్రతి ఇంటిలో ప్రతి మహిళ చదువుకోవాలని అన్నారు. మహిళలు ఇంట్లో చదువుకున్నప్పుడే తన కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు. ఎంతో ఉన్నత ఆశయాలతో సాగే సదస్సులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు తమ సమస్యలను పోలీసు సిబ్బందికి తెలియ చేయొచ్చు అన్నారు. మహిళలకు అవగాహన కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ నాగేశ్వరరావు, అడ్వకేట్ వెంకటరమణ, తహశీల్దార్ శ్రావణి, ఇఒపిఆర్‌డి రామచంద్రారెడ్డి, ఎస్ఐ మోహన్ నాయక్, ఎపిఎం ఖాదర్ వలీ, హౌసింగ్ ఎఇ వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లలిత, మహిళలు పాల్గొన్నారు.

జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాలి :జడ్జి



బహుమతులు పొందిన విద్యార్థులతో జడ్జి పసుపులేటి శంకర్

ప్రజాశక్తి-రామాపురం

అన్నమయ్య జిల్లా పేరును రాష్ట్ర స్థాయితో పాటు జాతీయ స్థాయి తో నిలబెట్టాలని రాజంపేట స్పెషల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ పేర్కొన్నారు. బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి యువ ఉత్సవాలకు శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకొని గెలుపొందిన విజేతలకు అయన బహుమతులు ప్రదానం చేశారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర, యువజన వ్యవహారాలు శాఖ స్టెప్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన యువ ఉత్సవ్‌లో అనే అంశంపై పెయింటింగ్ విభాగంలో మొదటి బహుమతిగా ఎస్.వెన్నెల, రెండవ బహుమతిగా కె.బి.స్రవంతి, మూడవ బహుమతిగా కె.రెడ్డి ఇషాంత్‌లు ఎంపికయ్యారు. కవితవ్యం విభాగంలో మొదటి బహుమతిగా పి.సమీరా కణం, రెండవ బహుమతిగా కె.కార్తీక, మూడవ బహుమతిగా వి.నికిత అందుకున్నారు. మొబైల్ ఫొటోగ్రఫీ విభాగంలో మొదటి బహుమతిగా సి. సాయికిరణ్‌రెడ్డి, రెండవ బహుమతిగా పి.గౌతమీ, మూడవ బహుమతిగా ఎన్.రీతికారెడ్డి, డిక్లేమసిన్ విభాగంలో మొదటి బహుమతిగా ఎ.పూర్ణ ప్రియాంక, రెండవ బహుమతిగా షైక్ అమీనా, మూడవ బహుమతి వై.వంశికృష్ణ గెలుచుకున్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ మేళా గ్రూప్ విభాగంగాలో మొదటి బహుమతిగా బి.రూప టీమ్, రెండవ బహుమతిగా జి.లక్ష్మినాథ్ శర్మ టీమ్, మూడవ బహుమతిగా సి.తరుణ్ కుమార్‌గౌడ్ టీమ్, వ్యక్తి గత విభాగం మొదటి బహుమతిగా కెవియంఎస్ యశ్వంత్, రెండవ బహుమతిగా సిద్దేశ్వర్, మూడవ బహుమతి గురుచరణ్‌రెడ్డి గెలుచుకున్నారు. కల్చరల్ ఫెస్టివల్‌లో మొదటి బహుమతిగా మదనపల్లికు చెందిన జ్ఞానాంబిక కాలేజీ లంబాడి టీమ్, రెండవ బహుమతిగా జ్ఞానాంబిక కాలేజీ చెందిన కోయ టీమ్, మూడవ బహుమతిగా రాయచోటి మోడల్ కాలేజీకు చెందిన వైశాలి టీమ్ గెలుపొందారు. పోటీల విజేతలకు నగదు బహుమతులు మెమెంటో, సర్టిఫికెట్ ప్రదానం చేశారు. కార్యక్ర మంలో మణికంఠ, స్టెప్ సిఇఒ సాయి గ్రేస్, భాస్కర కాలేజీ కరస్పాండెంట్ భాస్కర్, ప్రిన్సిపల్ ఎసిఎస్ రెడ్డి, ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ పి.మురళినాయక్ నుంచి సుమారు 500 మంది యువత స్టెప్ సిబ్బంది, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్ పాల్గొన్నారు.

జ్ఞానాంబిక విద్యార్థులకు నగదు బహుమతులు

మదనపల్లి : స్థానిక శ్రీ జ్ఞానంబికా డిగ్రీ కళాశాల విద్యార్థినులు అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగిన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ అఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, నెహ్రూ యువకేంద్ర డిపార్ట్మెంట్ అఫ్ యూత్ అఫైర్స్ వారి సంయుక్త ఆధ్వర్యములో నిర్వహించిన గ్రూప్ ఫోక్ డాన్స్ లో బంజారా డాన్స్‌కు మొదటి బహుమతి, కోయ డాన్స్‌కు రెండవ బహుమతి లభించినదని కారెస్పాన్డెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. వీరికి మొదటి బహుమతికి రూ.7వేలు, రెండవ బహుమతి రూ.5వేలు అందించారని తెలిపారు. బహుమతులు పొందిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఎస్.రమాదేవి, డాన్స్ మాస్టర్ సురేష్‌లను అభినందించారు.

హెచ్ఐవిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం


ప్రజాశక్తి-చిన్నమండెం

స్థానిక ఆదర్శ పాఠశాలలో ముందస్తు ఎయిడ్స్ దినోత్సవం శనివారం నిర్వహించారు. ముందుగా జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల వైద్యాధికారి రాధిక మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో శారీరక సంబంధం,అపరిశుద్ధ రక్తదానం, సిరంజిల వినియోగం వల్లనే ఎయిడ్స్ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. దీనికి నివారణే మార్గం అని, చికిత్స మాత్రం లేదని విద్యార్థులకు తెలియజేశారు. కౌమార దశలో విద్యార్థులు హెచ్ఐవి వ్యాధి పట్లఅవగాహన కలిగి ఉండాలని ఆరోగ్యకరమైన వివాహ సంబంధాల వలన ఎయిడ్స్ వ్యాధిని అరికట్టవచ్చని వివరించారు. ఆరోగ్య సహాయకుడు ధర్మారెడ్డి మాట్లాడుతూ రక్త పరీక్షల ద్వారా ఎయిడ్స్, హెచ్ఐవి రోగనిర్ధారణ చేసుకొని వైద్యుల సలహాల మేరకు మందులు వాడాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష తగదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ర్యాలీతో మొదలై పోస్టర్ ప్రదర్శన, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరసింహులు, నాగ నవీన్ కుమార్, సుబ్బరాయుడు, రవిశంకర్, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా అందరూ కృషి చేయాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ బాలికల కళాశాలలో అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎయిడ్స్ అంటుకునే వ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని తెలి పారు. నేటి యువత ఎయిడ్స్ పైన అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎయిడ్స్ మహమ్మారికి మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శివపార్వతిదేవి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రెడ్డెప్పరెడ్డి, కళాశాల పీడీ మురళీధర్, చంద్రమోహన్, పివి రమణ, సురేందర్ రెడ్డి, శ్రీనివాసులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. **పీలేరు:** ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ పట్ల ప్రజలందరికీ అవగాహన చాలా అవసరమని ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం పీలేరు సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సిసి యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, నివారణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎన్‌సిసి క్యాడెట్లకు, విద్యార్థులకు ఉందన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో ప్రతి విద్యార్థీ తన పాత్రను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఎన్‌సిసి అసోసియేట్ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. వెంకట రమణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్యలో తొలి వరుసలో ఉందన్నారు. విలువలతో కూడిన సామాజిక ప్రవర్తనతో ఎయిడ్స్ వ్యాధిని నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అనంతరం, ఎన్‌సీసీ క్యాడెట్లు పీలేరు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. **వీరబల్లి :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండలంలో ర్యాలీ జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అజంతుల్లా పాల్గొని ఎయిడ్స్ అంటుకునే వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.రఘురామయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరమని సరైన ఔషధాలు ఆహారం తీసుకుంటే వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాన్ని పెంచుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్యాంసుందర్ రెడ్డి, అరుణమ్మ, చంద్రశేఖర్, వేణుగోపాల్, చంద్రశేఖరరెడ్డి, రాధాకృష్ణ, చంద్రకళ, వసుంధర, ఈశ్వర్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు. **రాయచోటి టౌన్:** జిల్లాలో ఎయిడ్స్ పై అవగాహన పెంచడంలో భాగంగా మహిళలు పెద్దఎత్తున భాగస్వాములయ్యేందుకు వీలుగా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు డైట్ కళాశాల మైదానంలో మహిళలకు ముగ్గులు పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలు ఆకట్టుకుపోవడంతో పాటు హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ, నియంతరణపై అవగాహన కల్పించారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శైలజ పోటీలను పర్యవేక్షించారు. ఈ పోటీలకు 26 మంది మహిళలు పాల్గొనగా మొదటి బహుమతి రూ.111లు,: రెండవ బహుమతి రూ.777లు, మూడవ బహుమతి రూ.555లు ముగ్గురు మహిళలు గెలుచుకున్నారు. పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో డెమో అధికారి దేవా శిరోమణి, న్యాయవాదులు ఖైరూన్, డైట్ కళాశాల ప్రిన్సిపల్ కిరణ్మయి, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, పిసిఎస్ఎస్ పీడీ చెన్నారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు సతీష్, ఎపి స్టాక్స్ పార్ట్నర్ సిబ్బంది అల్లా వలి, మంజునాథ కళాశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండలాన్ని ఎయిడ్స్ రహిత మండలం గా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని వైద్య విధాన పరిషత్ ప్రభుత్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్ తేజశ్రీ కోరారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్లే కార్డులు చేత బట్టి నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రశేఖర్, ఐసిటిసి కౌన్సిలర్ చంద్రమోహన్, ల్యాబ్ టెక్నీషియన్ బాలాజీ,అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నమండెంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు

పారదర్శకంగా పింఛన్ల పంపిణీ



వీరబల్లి: పింఛన్‌ను అందిస్తున్న భానుగోపాల్‌రాజు

ప్రజాశక్తి-వీరబల్లి

ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్ల పంపిణీతో అవ్వాతాతలకు ఆర్థిక భరోసా లభిస్తుందని మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామ పంచాయితీలలో చేపట్టిన ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓదివీడు కస్పాలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ల నగదును అందించారు. కార్యక్రమంల గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకట్రామ రాజు, బూత్ కన్వీనర్లు సుధాకర్, సిద్ధిరాజు, సిఎం రాజు, రామచంద్రయ్య, చలపతి, గాలి శీను,సాయి, మహేష్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **కలకడ:** మండలంలో 96శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ అబ్దుల్ రహీం తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ 1న ఆదివారం రావడంతో నవంబరు చివరి తారీకు 30న పింఛన్లను పంపిణీ చేయాలని ఆదేశించడంతో శనివారం మండలంలో పింఛన్ల కార్యక్రమం తొంబై ఆరు శాతం వరకు పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలో అన్ని రకాల పింఛన్లకు సంబంధించిన మొత్తం 5486 పెన్షన్లు పంపిణీ చేయవలసి ఉండగా వాటిలో 5266 పింఛన్లను పంపిణీ చేసి 96శాతం పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన వాటిని సోమవారం లోపల పంపిణీ చేసి 100శాతం పూర్తి చేస్తామని ఎంపిడిఒ తెలిపారు. **పీలేరు:** మండలంలో 96 శాతం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పూర్తయినట్లు ఎంపిడిఒ శివశంకర్ తెలిపారు. మండలంలోని 15 పంచాయతీల పరిధిలో మొత్తం 9,748 సామాజిక పెన్షన్ల లబ్ధిదారులు ఉండగా వారిలో శనివారం 9,286 మందికి పెన్షన్లను పంపిణీ చేసి 96 శాతం చెల్లింపు ప్రక్రియను పూర్తి చేసినట్లు ఎంపిడిఒ అన్నారు. **తంబళ్లపల్లి :** మండలంలో శనివారం పింఛన్‌దారులకు ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు పింఛన్‌ను అందజేసి 96.42 శాతం పూర్తి చేసినట్లు ఎంపిడిఒ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. కోసివారిపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి టిడిపి ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.



కలకడ : పింఛన్లను అందిస్తున్న ఎంపిడిఒ



జ్యోతి చౌక్ ఆక్రమణలను పరిశీలిస్తున్న నగర పంచాయతీ కమిషనర్, తహశీల్దార్

జ్యోతి చౌక్ వద్ద ఆక్రమణలు పరిశీలన

- కమిషనర్ పల్లవి, తహశీల్దార్ అన్సారీ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలోని ఆక్రమణలపై అధికారులు కొరడా ఝులిపి స్తున్నారు. ఇప్పటికే పట్టణంలో మురుగు నీటి కాలువలపై చేపట్టిన ఆక్రమణలను, బంకులను తొలగించారు. అందులో పట్టణంలోని ప్రధాన కూడలి అయిన జ్యోతి బస్టాండ్ వద్ద స్థానిక తహసిల్దార్ మహమ్మద్ అన్సారి, నగర పంచాయతీ కమీషనర్ పల్లవి, నగర పంచాయతీ అకౌంట్స్ అఫీసర్ బి.రమాదేవి, మండల సర్వేయర్లు విఆర్‌ఒలతో కలిసి మెయిన్ రోడ్లలోని ఆక్రమణలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లవి మాట్లాడుతూ జ్యోతి చౌక్ వద్ద ఎంతవరకు ఆక్రమణలు జరిగాయనే విషయాన్ని పరిశీలించినట్లు తెలిపారు. దీనిపై ఆర్‌అండ్‌బి అధికారులకు విన్నపం పంపించామని, వారు వచ్చి మార్కింగ్ వేసిన తర్వాత ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు.ఇప్పటికైనా ఆక్రమణదారులు ప్రజల సౌకర్యార్థం ఆక్రమణలు తొలగించాలని అధికారులు సూచించారు.



ఆహ్వాన పత్రికలను విద్యార్థులకు అందిస్తున్న రమణ

వినూత్నంగా తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని దలవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు డిసెంబర్ 7న జరిగే తల్లిదండ్రుల సమావేశాలకు పాఠశాల ఉపాధ్యాయుడు రమణ ఆధ్వర్యంలో వినూత్నంగా ఆహ్వాన పత్రికలను విద్యార్థుల తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ బడివైపు ఒక అడుగు.. తల్లిదండ్రులతో ముచ్చట్లు అనే శీర్షికతో పభుత్వం చేపట్టిన తల్లిదండ్రుల సమావేశానికి సన్నద్ధతలో భాగంగా ఆహ్వాన పత్రికలను అందించినట్లు పేర్కొన్నారు. ఇలా వినూత్న సృజ నాత్మక ఆలోచనలు విద్యార్థి జ్ఞానాభివృద్ధికి అవసరమని పిల్లలకు ప్రోత్సాహం అందిస్తే ఏ పనైనా సులువుగా నేర్చుకుంటారని పేర్కొన్నారు.

రిజర్వ్ ఎస్ఐ గుణశేఖర్‌కు సన్మానం

ప్రజాశక్తి-కడప



గుణశేఖర్‌ను సన్మానిస్తున్న సభ్యులు

జిల్లాలోని భాకరపేట 11 బెటాలియన్‌లో రిజర్వ్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఇ.గుణశేఖర్ శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా స్థానిక రామాంనేయపురంలోని ఆంధ్రప్రదేశ్ యానాది గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు యాటగిరి సుబ్బరాయుడు నివాసంలో గుణశేఖర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం తరపున గుణశేఖర్ దంపతులకు దుశ్శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మల వెంకటర మణ, జిల్లా అధ్యక్షులు నల్లి బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కానూరు అయ్యావారయ్య, జిల్లా కోశాధికారి తలపల మధుసూదన్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు పాలెంకోట మణి, గుణశేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రేషన్ షాపులపై నిఘా పెంచాలి

- సిఎంకు ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి లేఖ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రేషన్ షాపులపై నిఘా పెంచాలని, రేషన్ కార్డుల విషయం పునఃపరిశీలన చేయాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాం గోపాల్‌రెడ్డి కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. పేద ప్రజలకు చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యం పక్కదారి పడు తోంది. ఇది కొంతమంది అక్రమార్కులకు కోట్ల రూపాయలను సంపాదించే ఆదాయ వనరుగా మారింది. ఇది ఒక వ్యవస్థీకృతనేరంగా జరుగుతోంది. ప్రభుత్వాలతో, రాజకీయ పార్టీలతో సంబంధం లేకున్నా యథావిధిగా జరుగు తోంది. రాష్ట్రంలో దాదాపు ఒక కోటి 57 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వీరిలో నిజమైన పేదలున్నారు. ప్రభుత్వ బియ్యం కోసం ఎదురుచూసే వారు న్నారు. బియ్యంతో అవసరం లేకుండా ఇతర ప్రభుత్వ పథకాల ప్రయో జనా ల కోసం రేషన్ కార్డులు పొందిన వారూ ఉన్నారని తెలిపారు. ఇలాంటి వారు లక్షల మంది రేషన్ బియ్యం తినడం లేదు. ఇలాంటి వారిని గుర్తించి డీలర్లు వీరితో మాట్లాడుకొని వీరికి కిలో రూ.10 నుంచి రూ.20 ఇచ్చి బియ్యాన్ని తీసుకుంటున్నారు. వీరితో ఇంటి దగ్గరకుపోయి మిషన్‌తో వేలి ముద్ర వేయించుకోవడమో లేక మరో విధంగానో చేస్తున్నారు. స్మగ్లర్లు ప్రతి మండలంలో తమ ఏజెంట్లను నియమించుకొని బియ్యాన్ని సమీకరించి, వాహ నాల ద్వారా సమీపంలో ఏర్పరచుకున్న గోడౌన్‌కు చేరుస్తున్నారని ఆరో పించారు. ప్రతి నియోజక వర్గంలో బియ్యం అక్రమ రవాణా ద్వారా ప్రతి నెల రూ.50 నుంచి రూ.60 లక్షలు సంపాదిస్తున్నారు. ఇది నాలుగు స్టేజిలలో జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ప్రతి నెల రూ.100 కోట్లు అక్ర మార్కుల జేబుల్లోకి వెలుతుంది. ఈ వ్యవహారం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లకు రూ.వేల కోట్లు దుర్వినియోగమవుతోందన్నారు. దీనిపై ప్రభుత్వం విస్తృత చర్చ జరపాల్సి ఉంది. చాలా ప్రాంతాల్లో అధికారులకు రేషన్ బియ్యం అక్రమ రవాణా గురించి తెలిసినా మిన్నకుండిపోతున్నారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

రోశయ్య రాజకీయ భీష్మాచార్యులు

- పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య రాజకీయ భీష్మాచార్యుడు, అజాత శత్రువని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. హైదరాబాద్‌లో శనివారం ఏర్పాటు చేసిన రోశయ్య 4వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తులసిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో కడప జిల్లా మాజీ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు, గౌతం, శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

వరి నూర్పిడి తాత్కాలికంగా ఆపాలి

ప్రజాశక్తి - మైదుకూరు(చాపాడు) : ఫెంగల్ తుఫాను ప్రభావం వల్ల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి పంట నూర్పిడి పనులు తాత్కాలికంగా మూడు రోజులు వాయిదా వేయాలని మైదుకూరు మండల వ్యవసాయాధికారి ప్రసన్న, చాపాడు ఎఒ మ్యాగీ వేర్వేరు ప్రకటనల్లో రైతులకు సూచించారు. ఇప్పటికే వరి నూర్పిడి చేసి ఉంటే ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టలతో కప్పి ఉంచుకోవాలన్నారు. అధిక వర్షం పడితే నీరు నిలువ లేకుండా ప్రవహించేలా కాలువలు ఏర్పాటు చేసుకొవాలన్నారు. ధాన్యం వర్షానికి తడిస్తే మొలకలు రాకుండా ఉప్పు ద్రావ ణాన్ని పిచికారి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారుల సూచలను పాటించాలని వారు కోరారు.